[illegible]

13572

శ్రీ

అభినవకుమతిశతకము

మొదటిభాగము.

గ్రంథకర్త:

గాజులపల్లి వీరభద్రరావు.

1926.

 వెల. 0—2—0

అనుభవచికిత్సాదర్పణము

రెండవముద్రణము. దళసరికాగితములు. చక్కనిఅచ్చు.

గ్రంథకర్త: వైద్యపండిత

వసంతపురం లోకరాజు మునయ్యగారు.

బదిసంవత్సరములుగ లోకమునందనేక స్థలములందు
గాగింపఁబడి యనేకులను రక్షించిన బ్రహ్మశ్రీ వైద్య
, లోకరాజు వసంతపురము మునయ్యగారి, అనుభవ
వాడి గుణమిచ్చిన ఔషధములను కొంచెమైనను
పెట్టక బాలురుసయితము నమ్మకముగా యియ్యఁ
ఔషధములను జేయుపద్ధతులను వ్రాయఁబడినది.
స్తకము సహాయమున ఎంతమాత్రపు ప్రాథమిక
నము గలవారయినను తమంతటఁదామే ఔషధముల
గలరని మానమ్మకము. యీగ్రంథమునందు సుమా
ఁటలు, 1800 చికిత్సలుచేయుటకు చక్కని తేనెలో
తెనుఁగుపద్యములు బాలురకు సయితము అర్థమ
చ్చుటచ్చుటకఠినపదములకుతెలుగు టీకాతోసహా
ఁబడినది. ఈగ్రంథమునందలి చికిత్సలలో నొక్కటియైా
నను గుణమునిచ్చుటకు దప్పినదని రుజువుచేసిన సొమ్ము
వాపసుయియ్యబడును. వెల. రు 2-8-0 లు.

జనోపకారిణీస్టోర్సు, పొద్దుటూరు.

శ్రీ

అభినవకుమతిశతకము

మొదటి భాగము.

గ్రంథకర్త:

గాడేపల్లి వీరభద్రరావు

1926.

రు. 0 - ౨ - ౬

ప్రథమముద్రణము

1500 ప్రతులు

జూలై నెల 1926.

పెద్దిగుంటూరు

జానకీ ముద్రా[illegible]లయన

ముద్రితము.

పీఠిక.

అభినవకుసుమశతకము. ఇది ఆధునికకవులలో నొక ...వ గాజులపల్లి ప్రభాకరరావుగారిచే రచింపఁబడియె. ఆంధ్రభాష యితనికి దేశభాషయే. ఇతని కవనమందు కందపద్యరచనమె ప్రధమ కృత్యము. సునీతిబోధకములగు సామెతలు ప్రతిపద్యమందు నిండియున్నవి. వేయేల. ఆంధ్రపాఠశాలాధికారులు దీని లఘుపఠనీయగ్రంథముగ నంగీకరింతురని తలంచెద. ఇంకను గొన్నిగ్రంథములయం దితనికి రచనా కుతూహలము కలదని తెలియవచ్చుచున్నది. రచనావైశారద్యము సోపానసరణివలె నౌన్నత్యము నందుఁగాత.

ఇట్లు,

శాకరాపేట.
3—6—26 } రాయపెద్ది, వెంకటరమణయ్యశాస్త్రి.

విజ్ఞప్తి

సంస్కృతభాషయందు గాని, యాంధ్రభాషయందు గాని నాకు పాండిత్యము బొత్తుగాలేదు. సామాన్యముగ ప్రాథమిక పాఠశాలలలో నేర్పించు వ్యాకరణ సూత్రములైన నే నెఱుగను. విశేష గ్రంథావలోకనము వలనను, ఆంధ్రపత్రికాపఠనమువలనను, నేగడించిన భాషాజ్ఞానముచే నీశతకాది గ్రంథముల వ్రాయ సాహసించితిని. పండితవరులు యిందలి లోపములను దయతో నెఱుకపఱచిన పునర్ముద్రణమున సవరించి దిద్దుకొనెద. ఇందు నాయనుభవమునకప్పుడప్పుడు, దోచిన నీతుల శక్తికొలది బొందుపఱచితి. ఎటులైనను నేనొక గ్రంథకర్తను గావలెనన్న కుతూహలము నన్ను బ్రేరేప పండితసంస్కారణములైన బొందకయే నీశతకము బ్రకటింపదలచిన నన్ను పండితోత్తములు మన్నింప బ్రార్థించెద. పిట్ట చిన్నది కూత పెద్దది యను లోకోక్తిచొప్పున శతకమునకును విభాగములా? యని నన్ను బ్రశ్నింపవచ్చును. అందుకు నేరచించిన రెండువందల పద్యముల నొకమారచ్చొత్తింపలేని నా ధనలోపమే ముఖ్యకారణము. ఈచిన్న పొత్తమునకు బీఠికవ్రాసిన వారికిని, అల్పవ్యయమునకే యచ్చొత్తించిన జానకీ ముద్రణాలయాధిపతులకును గృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచు నింతటితో విరమించెద.

అనువారిపల్లి.
16—6—6

ఇట్లు, బుధజనవిధేయుడు.
గాజులపల్లి వీరభద్రరావు.

కుమతిశతకము.

శ్రీకారము గృతిమొదలను
బ్రాకటముగ నిలుపుకవుల పద్ధతివలెనే
వాకొనఁ బూనితి నేనును
శ్రీకాంతుని నామమిందు జెలఁగఁ గుమతీ. 1.

క॥ కందంబు యందం బగునని
పొందుగ సమకూర్చి నీతి పుంజములిందుఁ
జందగ వ్రాసెద శతకం
బందముగా కవులుమెచ్చ నరుదుగ గుమతీ. 2.

క॥ నీవలె దేవుని పుత్రులె
నీవలె ప్రాణంబు లోకమె నీతియు నొకటే
నీవలె జూడుము సర్వుల
నీవలె జూడంగ మేలునీకగు గుమతీ. 3.

క॥ పనిలేక పరుల యిండ్లకు
జనదగ దేవేళ నెంత సాధువులైనఁ

చనినఁ వచ్చును నిందలు
మనమున యోజించిదీని మానుము కుమతీ. 4.

క॥ సరసం బెవ్వరి తోడను.
విరసంబే తెచ్చుచుండు విపరీతముగా
పరసతుల తోడ నెప్పుడు
సరసము సరిగాదు మాను చయ్యన కుమతీ. 5.

క॥ నాలుకపై రుచి గోరకు
చాలఁ బ్రియ మిద్దియనుచు సర్వం బెలమిఁ
బేలవు నీవై తినకుము
నాలుకపై నుండబోదు నమ్ముము కుమతీ. 6.

క॥ ధనమును సంపాదింపగ
ననువగు రీతిననె గాక యప్పప్పు రీతిఁ
గొనకొని కూర్పగ జూడకు
ఘనమగు కీర్తియును దాన కలవగు గుమతీ. 7.

క॥ కాసుకు బోయిన మానము
కాసులు వేయింటికైన గాదుర పొందఁ
గాసుకడ మాన మేటికి
వీసముగా గాంతువీవు వెఱ్ఱిని గుమతీ,

క॥ కులమే దైనను గానీ
యిలలో గుణమున్న నదియె యిచ్చును ఘనతఁ
సలలితమా సద్గుణమును
కులముతొ బోల్పంగ నెందు గూడదు కుమతీ. 9.

క॥ ఋణమే కాల్చును మనుజుని
ఋణమే నిలువెల్ల జీల్చు రోగము వెచ్చున్
ఋణమెంత వారి కైనను
గణనకు రానీదుదాని ఘనమది సుమతీ. 10.

క॥ పలుకేపలె జనము మెచ్చగ
పలుకంగా నగదు కాదు పల్కులు సభలన్
పలుకక న్నేరని చో భూ
తలమున బండవలె నుండ దగుగా సుమతీ. 11.

క॥ కలకాల మొక్కరీతిగ
జలజాక్షున కైననాని జరుగదు జగతిన్
గలవెన్నొ లైన నుండదు
కలకాలము దీనిదెలిసి గడుపర సుమతీ. 12.

క॥ వెలయాలి పొందు చేసిన
తొలగును మున్నుండె ధనము [illegible] దేహా
త్ములబలము సడలునయ్యా
వెలవెలదుల పొందువలదు విడువర సుమతీ. 13.

క॥ పదుగురు కుమారు లేటికి
మునమున గూర్పంగ నొక్క పుత్రుడె చాలున్
పదివేల చుక్కలందున
జవలం జందుప్రిండె కాంతి సారము సుమతీ. 14.

క॥ పలుకగ వచ్చును నీతుల
బలుకంగా వచ్చు మఱియు పలుధర్మములన్

పలుకుల వలెనే నడుచుట
కలికాలము నందు మిగుల గష్టము కుమతీ. 15.

క॥ శకునము జూచియె చనవలె
శకునంబును జూడకెపుడు జనదగ దెపుడున్
శకునము సరిగా కుండిన
వికవికలౌ కార్యఫలము వినరా కుమతీ. 16.

క॥ ఎంతే కష్టము గలిగిన
నంతయు దుఃఖింపకున్న శుకయోగివిగా
నెంతురు జనములు వింతగ
మంతనమున దీనిదెలిసి మనరా కుమతీ. 17.

క॥ చిత్తము శివు బూజింపగ
బత్తిని పర భామలందు బరపుట లెపుడున్
బొత్తుగ ఫల ముండదనెడు
సత్తెము గనుగొనుచు పూజ సల్పర కుమతీ. 18.

క॥ పరసతిని తల్లిగాగను
పరధనమును మన్నురీతి బాటించినచో
నరుడధిక పుణ్యతముడై
కరివరదుని కరుణబొంద గల్గుర కుమతీ. 19.

క॥ ఇల విద్య లెన్నినేర్చిన
తెలివింతయు బొందలేరు తెలియని మనుజుల్
తెలివొకరి సొమ్ముగాదని
తెలిపెడి పలుకెంతొ నిజము తెలియర కుమతీ. 20.

క॥ నీవొకటి దలచి యుండిన
దైవం బింకొకటి దలచు తథ్యముగాఁగన్
నీవెపుడు ఫలము గోరక
నీవిధి నెరవేర్ప మేలు నీకగు సుమతీ. 21.

క॥ నీవెపుడు ఫలముగోరక
దేవునిపై భారముంచి స్థిరమతితోడన్
నీవన్ని పనులు సల్పిన
దేవుడు వృథసేయడంచు దెలియర కుమతీ. 22.

క॥ మగనికి వలవని దేదియు
దగఁదాఁ గోరక ప్రియంబు ధరసల్పినయా
మగువను రెండవ లక్ష్మియె
యగునని చెప్పంగవచ్చు నౌరా కుమతీ. 23.

క॥ కోటులు ధనమార్జించిన
కాటికి జనువేళలందు కాసొకటైనన్
దాటదు వాకిలి తనతో
నేటికి వ్యర్థంపుమోహ మిలలో సుమతీ. 24.

క॥ చేతిలో బలముండంగనె
దాతై తానీయవలెను తగు దానంబుల్
వాతము చేతికివచ్చిన
నేతీరున నీయనేర్తు విలలో సుమతీ. 25.

క॥ నీలో పొగరుకు ముడియుచు
లోలాక్షులఁగాంచి మోహ లోలుడవగుచున్

యేలా రతులను గోరెదు
కాలుని సమ్మెంట వ్రేటు గనరా సుమతీ. 26.

క॥ మగనిని బాసిన మగువకు
సుగుణంబులవెన్నియున్న చూపకధాత్రిన్
మగడువిడిన ముండందురు
మగనివివేకంబదేల మాన్యత సుమతీ. 27.

క॥ పలుకుల నీతులు జిమ్ముచు
కులువలు తమ నడతలోన దొసగులు పాసగన్
వల పెరుగని వనితలవలె
పలపల దిరుగంగ నేమి బాగగు సుమతీ. 28.

క॥ ధనమున్న దానముండుట
వనముండిన గోకిలంబు వసియించుటయున్
జనులున్న నీతియుండుట
లొనగూడక వాసియెట్లు లుండును సుమతీ. 29.

క॥ తులలేని ధాన్యసంపద
లలయక గూర్పంగ జూతు రదినిల్వదు సూ
నులు కదుదరిద్రులగు నెప
నిలుపంగా నెవరితరము నిరతేను సుమతీ. 30.

క॥ పూసాటు సొమ్ముగాంచిన
చేసాపగ బుద్ధివొడము శివునకునైనన్
చేసాప కుందురెవ్వరు
పూసాటుగ సొమ్ము దొఱకి పురుషుని సుమతీ. 31.

క॥ పోయకు పాముకు పాలను
చేయకు దుష్టాత్ముతోడి చెల్మిని యెపుడున్
రోయకు యిల్లాలి సొంబగు
బాయకు సుజ్ఞాని చెల్మి బంధము కుమతీ. 32.

క॥ వాఁడెవరి తోడవచ్చిన
నీదింతయు నుండుతప్పు నిక్కముదాసన్
నీదేమియు తప్పుండక
వాఁడెవ్వరితోడ పోసగ బడదుర కుమతీ. 33.

క॥ తన పలుకులెల్ల సత్యము
తనచైదము లెల్ల శాస్త్ర ధర్మంబనియున్
అనుకొనక నరుడు స్వయముగ
తన నడత పరీక్ష సల్పదగుర కుమతీ. 34.

క॥ కనుమూయు నంతలోపల
నొనగూడెడి మేలుకీళ్ల నొకటియునైనన్
గనుగొన జాలడు మనుజుడు
కనుగొన నరుశక్తియెంత ఘనమా కుమతీ. 35.

క॥ ఋతుకాల మందు మాత్రమె
రతిసల్పగ గోరు పసులు రతి మితిలేకన్
మతిలేని మనుజు పోలిక
నతిచపలత సలుబూన వౌరా కుమతీ. 36.

క॥ గడచితినిక నాకేమని
దుడుకున బల్కంగరాదు దూరపుదృష్టిన్

అడుగడుగుకు నీవేగతి
బడియెదవో దానిదెలిసి బ్రతుకర కుమతీ. 37.

క॥ కనకపు బొమ్మయగు నెడ
ఘనమగు వస్త్రంబులేల గట్టగ ధరలో
జనమోహిత లగు సుదతులు
కనకపు బొమ్మల దాల్పగావలె కుమతీ. 38.

క॥ పదునైదు నాళ్లకొకపరి
పదిలముగా లంఘనంబు పాటించినచో
గదియ దజీర్ణపు రోగం
బదియే నేకాదశందు రాజ్యులు కుమతీ. 39.

క॥ జననంబందున సోదరు
లనబడు వారలె పదపడియగుదురు శత్రుల్
ఘననీతి యుతుల సహితము
ధనమోహము నీతిబాపు తథ్యము కుమతీ. 40

క॥ ఒకరిని జెరిచెడి గుణ ముం
డ కథరనుండదు రహస్య టక్కరి తనమే
రికి నను మహాత్ముబోధన
సకలోర్విక డెంతనీతి సారము కుమతీ. 41.

క॥ కడుపార నోగిరంబును
గుడువక బీద కిసుమంత గొనుమని బిచ్చం
బిడకను లుబ్ధత దిరుగా
డెడు వరుగతి వెనుకకాలు డెలుగుర కుమతీ. 42.

క॥ తురగము గుణసంయుతమని
తరుణులు సుకుమార్లటంచు దగదుర విడువక్
చులుకుగ నొకమారైనను
బెళుకక గుణవృద్ధియొప్పు పెంపగు సుమతీ. 43.

క॥ వనమున వాసము జేసిన
మనమున కశ్మలము బోక మానవు లెవరుక్
ఘనయోగులు కానేరరు
కననేరరు దేవునంచు గనుగొను సుమతీ. 44.

క॥ అదనెఱుగక నాథునితో
నిది లే దది లేదటంచు నేస్పించెడియా
ముదితతో కాపురము సలుపు
ట దివిజునకు గూడ సాధ్యమానా సుమతీ. 45.

క॥ తనువుండిన మూన్నాళ్లలో
తినవలె నోటికి రుచిగను తీర్థంబులకుక్
జనవలె గనవలె కోవిద
జనముల వినవలె సునీతిసారము సుమతీ. 46.

క॥ అలికుల వేణుల గూర్చిన
తలపులు మదినిండ నురులదవిలెడియా చే
ష్టలచందంబుననే పురు
షులు వైవాహికము లాడజూతురు సుమతీ. 47.

క॥ ఎంతే లోకము పొగడగ
వింతగు ధర్మంబు జేసి వెలసినగానీ

సుంతయు ఫలముం గోరిన
గొంతెమవలె వాడుసంత గోపటి కుమతీ. 1౮.

క॥ పరిపరి విధముల జూచిన
నిరవుగ సుఖ దుఃఖములకు యింతులె ధరలో
సరియగు భార్యతొ సుఖమును
నరకము దుష్టాత్మయైన నాతితొ కుమతీ. 1౯

క॥ రోగము దెలియక వైద్యుడు
రోగికి మందీయ దగదు ధుర్తముగధరలో
బాగుగ తెలియక యిచ్చిన
మూగకు నేర్పించుచదువు బోలుర కుమతీ. ౫౦.

క॥ తనరోగము దెగుతెరవును
గననేరక యొరుచికిత్స గావింపంగా
పనిబూను నట్టివైద్యుని
ఘనమెంతని చెప్పవచ్చు గనుగొను కుమతీ. ౫1.

క॥ తన ఘనత యిట్టిదంచును
ఘనముగ వర్ణించి చెప్ప గానపె పటరా
వనమున గేదగియుండిన
ఘనవాసన గొల్పి ఖ్యాతి గాంచదె కుమతీ. ౫౨.

క॥ తన నౌకరు నిందజేసిన
తనకెంతటి కోపమొదవు ధరనటువలెనే
తన నిందల కొరుల మనము
ఘనకోపం బొందునంచు గనుగొను కుమతీ. ౫౩.

క॥ పాండిత్య ముప్పమగునెడ
దండిగ గర్వంబుగల్గు తప్పకనెందు౯
పాండితి దండిగ నుండిన
యుండదు గర్వంబు నుంత నుర్విని సుమతీ. 54.

క॥ కులమున వద్దిక యుండిన
తలచిన మాత్రానకుక్క దాకాశికి బో
న లభించుననెడి సామెత
తలపున నేవేళనుంచ వగునా సుమతీ. 55

క॥ అక్కర గడచిన మీఁదట
తక్కెడ విఱుగంగగొట్టి తప్పక పోయిలో
గుర్రిక్కుట యని నీతియనుట
నొక్కెడ నీమనమునందు నుంచుము సుమతీ. 56

క॥ ఘనయోగి యైన గానీ
తనకాలము గానివేళ తరుణుల పొందు౯
మనసుం దాశించి మిగుల
ఘననిందల పాలుగాక గడచునె సుమతీ. 57.

క॥ వెలగల బట్టల దాల్చిన
కులమే మఱునంగ జేసి కూర్చును మదము౯
వెలగలుగు బట్టలెప్పుడు
వలదుర కట్టంగనీవు వసుధ౯ సుమతీ. 58

క॥ క్రొత్తగ కోడలు వచ్చిన
యత్తలు మొత్తంగజూతు రదియేలనొకో

అత్తయు మునుదా నొక్కెడ
న త్తింటికి కోడలగుచు నలరదె కుమతీ. 59.

క॥ పతియనిన నీసడించుచు
పతియాజ్ఞల మీఱిముక్తి బడయగ మిపులన్
వ్రతముల సల్పిన పడతుక
పతిభక్తిని లేక ముక్తి బడయునె కుమతీ. 60.

క॥ పుక్కిటి పురాణమనినన్
జొక్కుచు నీవిందువెపుడు సొంపుదలిర్పన్
మక్కువ హరిసంస్మరణము
దిక్కుకు బోవేలనీకు తెవులా కుమతీ. 61.

క॥ ఎప్పుడు జూచిన నితరుల
తప్పుల వెతుకంగ జూతు తప్పులు నీకున్
జొప్పడ కుండునె యెయ్యెడ
నొప్పులనే సల్పువార లుందురె కుమతీ. 62.

క॥ ధనమే మూలము నీతికి
ధనమే మూలంబు పాప తండముకెల్లన్
ధనమెంత యుండియున్నను
ఘనమతులే వేళనీతి గడువరు కుమతీ. 63.

క॥ పలుమారు కోపమొందకు
చలనంబున్ గలుగనీకు శాంతముమదిలోన్
కలతైన కోపచిత్తున
కలవడునే గౌరవంబు లరుదా కుమతీ. 64.

క॥ వాసిగ తోఁచిన నీతుల
వ్రాసితి నీ శతకమందు పండితజనముల్
చేసనకడు మృదుశైలిని
వ్రాసిన వాఁడేను వీర భద్రుఁడ సుమతీ. 65.

ప్రథమభాగము సంపూర్ణము.



జానకీ ముద్రాక్షరశాల, ప్రొద్దుటూరు. సి 1/26.

ఈ గ్రంథకర్తగారిచే రచియింపబడి త్వరలో వెలువడనున్న యితర గ్రంధములు.

అభినవకుమతిశతకము. (రెండవ భాగము)

జనసామాన్యమునకు చక్కగ బోధపడునట్లు లోకోక్తుల తో నిండియుండు నీతులగుమి. త్వరలో వెలువడును. ఆ ౨.

సత్యవ్రతనాటకము

స్త్రీలగుణౌదార్యముల వెల్లడించుచు వ్రాయబడిన కల్పిత నాటకము. సత్యవాక్యపాలనమున అద్భుత సంకటముల కోర్చి కడతేరిన సతీతిలకముయొక్క చరిత్రము, కరుణంకడు జాలిపుట్టించును. స్త్రీ పురుషులకును, బాల బాలికలకు, పండిత పామరులకును, సుబోధకమగు మృదుశైలిలో రసవంతముగ వ్రాయబడినది. వెల. 1-0 0

వామనచరితనాటకము.

శ్రీ పోతనామాత్యకవివరుని భాగవతమందలి పద్యరత్నముల సందర్భానుసారముగ వాడకొనబడి మృదుశైలిలో వ్రాయబడిన పరమభాగవతోత్తమ చరిత్రము. రు. వెల 1-0-0.

☞ కొలది ప్రతులుమాత్రమే ముద్రింపబడును పరఖాస్తు ముందుగ బంపుకున్నవారికే లభించును.

గ్రంధములు వలయువారు క్రింది చిరునామాకు వ్రాయుడు

గాజుల పవీరభద్రరావు,
ఆనువారిపల్లి, పోరుమామిళ్లపోస్టు, కడపజిల్లా.

13572